# కోర్టులో కోలాహలం

అది పీపుల్స్ కోర్ట్. అక్కడికి క్రిమినల్ కేసులూ, లాండ్ డిస్ప్యూట్స్, దొంగతనాలు, హత్యలూ, ఫోర్జరీలకు సంబంధించిన కేసులురావు. కేవలం డైవోర్సుకి సంబంధించినవీ,కుటుంబ కలహాలు, అద్దె యిళ్ళకూ, అద్దెలకు సంబంధించినవీ, ఫ్లాట్సులో వుండేవారికి సంబంధించినవీ మాత్రమే వస్తాయి. చాలా వోరిమి లోకజ్ఞానం, యింగితజ్ఞానం కావాలి. తీర్పు నివ్వటానికి. కేవలం చట్టం, రూల్సు వల్ల యేమీ పరిష్కరింపబడవు.

ఆనాటి కేసు మరీ విచిత్రంగా, జటిలంగా వున్నది. ప్రిలిమినరీ హియరింగ్ అయిపోయింది. వాది, ప్రతివాదీ బలాబలాలు తేలాలి. యెవరికి యెక్కువ లౌక్యం చేతౌనో తేలాలి. మంచిగా, సబబుగా తీర్పు చెప్పనీయరు. కేసు వాయిదా పడేట్టూ నీరుగారేట్టూ చేస్తారు. తీర్పేమో చెప్పాలి. మరి న్యాయాధిపతి దినికున్నట్టు? రోజూ కోర్టుకు దేనికి హాజరవుతున్నట్టు?

అడ్వొకేట్ తాండవకృష్ణ న్యాయాధిపతి ఫ్రెండే. జస్టీ చెప్పాడు. వీలైనంతమేర గెంతుతూ వాదిస్తాడు.

యువరానర్! దోషియొక్క దోషమేమనగా, సమాజంలో కొంత స్టేటస్ వచ్చినా, ఫ్రెండ్లీగా వుండక, పాత తగాయిదాలు తవ్వి తలకెత్తుతూ, పగబట్టినట్టు యెవరినీ చూచి పోవటానికిరాడు. అసలు చూడకూడదని తీర్మానించుకున్నట్టు తేలుతున్నది. అది ధర్మంగాదు. లా కంటే ధర్మం గొప్పది. గతం నాస్తి అనుకుంటే అందరూ సంతోషంగా వుండొచ్చు. కలసి

వుంటే కలదు సుఖం. అనుకుంటే యెక్కువ లాభం. కాబట్టిన కుందేటికి మూడే కాళ్ళుంటే యేమిటి పొరుగుతుంది! యెవరు మెచ్చుతారు? పెద్దలను గౌరవించక్కర్లేదా? పిన్నలను మన్నించక్కర్లేదా? న్యాయం విచారించి, తీర్పుపొందాలని నా కల్యం ట్ల ఆశయం. అని వుదాత్త నాయకునిలాగా చూశాడు. మళ్లా అందుకున్నాడు.

ఐవరీ టవర్లో కూచుని, యెత్తైన పీఠం మీద కూచుని పాత పురాణం యెత్తి చెప్పటం, లోమోరేల్. జీవితం వడ్డించిన విస్తరి అయాక అయిన వాళ్ళని లేని వాళ్ళలాగా చూడటం. లోకువ చేయటం, కించపరచడం. మంచిపేరూ, ప్రతిష్ఠా తెచ్చిపెడతాయా? అని నిందుతురాలివంక నిరసనగా చూశాడు.

అయిన వాళ్ళకీ ఆకుల్లోనూ, కాని వాళ్ళకి కంచాల్లోనూ పెడుతున్నది. నిందుతురాలు.

వాదులు కొంతమంది బెంచీలమీదా, కొంతమంది గుంపుగా బోనులోనూ వున్నారు. వారిలో అర్థడాక్సు నుంచీ మోడరన్ వరకూ ఆచారాలు గలవారున్నారు. వర్ణ భేదం పాటించని యేకేశ్వరోపాశకులూ వున్నారు. నిర్గుణోపాసన చేసి బొందితో కైవల్యం పొందగలవారూ వున్నారు

అర్థణాకాసంత కుంకుమ ఫాలభాగాన ధరించిన వారు వున్నారు. త్రిపుండ్రం పెట్టుకున్నవారూ వున్నారు. అడ్డబొట్టు నిలువు బొట్టూ అసలు బొట్టు లేనివారు వున్నారు. మేలిమి పట్టు వస్త్రాలు ధరించినవారూ వున్నారు. నారచీరలు కట్టినవారూ, నైలెక్సు కట్టినవారూ వున్నారు. అందరి ఆశయం ప్రతివాదిని లొంగదీయాలని.

ప్రతివాది యెదురుగా బోనులో నిలబడి వున్నది. చాలా సామాన్యంగా వున్నది. తన వాదన అందుకున్నది.

యువరానర్! ఇక్కడున్న వాదుల్లో చాలా మంది కుందే శ్శకి ఓనాడు మూడే కాళ్ళున్నాయి. అలా ఋజువు చేయగలను. 'వాట్ డూయూ మీన్? అంటే ఐ మీన్ వాట్ఐ సే? అని జవాబు వచ్చిందిట. అలాగా వీరందరూ పాత పగలు పురస్కరించుకొని నన్ను పురుక్కింద జమ కట్టారు. వాళ్ళ తాతలు నేతులు తాగా రట, వాళ్ళ మూతులు వాసన చూడాలిట. కానీ వాళ్ళ తాతలూ తండ్రులూ పోయినా, ఆస్తులు పోయినా, మనుషులు నీతి తప్పినా, పాత గొప్పతనం వారినంటిపెట్టుకుని అలాదే వుంటుం దిట. ఆ లెక్కన చూస్తే నేనూ గొప్పదాన్నే. నాకు డబ్బు లే కపోతేనేం? మా తాత సాహిత్యరత్న. ఒక భాషలో గాదు మూడు బాషలలో మా అమ్మమ్మ యోగ విధ్యనేర్చి, కుండలినీ యోగం అభ్యసించింది. ఆయోగం సాదన చేసినవారికి ఐదు స్వాధీన మవుతాయుట.

తాండవకృష్ణ అడ్డు పుల్ల వేశాడు. చేతిలో పెన్నుతో వా రించాడు. నిలదీసినట్టు అడిగాడు.

అది హేర్‌సే యెవిడెన్సు. పెద్దవాళ్ళు సుస్తీబడితే వెళ్ళి పరామర్శించాలా అక్కర్లేదా? విలువైన మనిషిపోతే సంతాపం వెలిబుచ్చుతూ వుత్తరమన్నా వ్రాయక్కరలేదా?

నాకు ప్రాణం మీదికి వచ్చి బతకనని నిరాశ పడినప్పుడు వాళ్ళు రాక్కరలేదా? రాలేదు. భూమిమీద నూకలు చెల్లక బతికి

లేచి తిరుగుకున్నప్పుడు, వాళ్ళ రోగాలు నయం చేసుకోడానికి వచ్చారు. వాళ్ల వూళ్ళో వైద్యులు లేరా? నన్ను ముద్దు జేసి, ఆదరించిన నా తోడ బుట్టినది పోతే సంతాపం వెలిబుచ్చారా? సంతోషించారేమో? అన్నది ప్రతివాది వాదులవంక చూసింది.

వాదులలో ఒకామెకు వుద్రేకం కలిగింది.

మాకు తెలియదు. వాడుగాని,నువ్వుగాని వుత్తరం ముక్క వ్రాసి పడేస్తే రెక్కలు గట్టుకుని వాలేవాళ్లం మీ వారంతా తిట్టుమోతులై పోయె. మనిషికంటపడగానే దుమ్మెత్తి పోస్తారు అన్నది చేయెత్తి అభినయం గూడా చేసింది. తనదే రైటు అన్నట్టు చూసింది.

ఆ ధైర్యం అందుకొని మరొకామె అన్నది.

నీకు టెక్కు. మాపాటివారు భూపాటాన లేరని, మోము పైకెత్తి ఆకాశ సంచారం చేస్తారై పోయె. అని అభినయించింది.

నా సంగతి వదిలేస్తె, కథానాయకుడెందుకు రాయలేదుటా? చూద్దాం. నామర్దా. మీరు రారనీ తెలుసు. వారం, వర్జం రాహుకాలం అన్నీ పాటిస్తూ రారు. అదొక మిష తప్పించుకోటానికి. నా వాళ్లు తిట్టుమోతులా? మీకు నోట్లో నాలిక లేదా? మనిషి కంటపడకపోయినా, మీ యింటికి రాకపోయినా మీరందరూ పట్టిన తూర్పార రికార్డయింది వింటారా? ఇదిగో ఎగ్జిబిట్ వన్. యువర్ నర్! పర్మిషనిస్తే ఆన్ వేస్తాను. అని ప్రతివాది డ్రిమెటిగ్గా మెషిన్ యెత్తి బోను గూలం మీదుంచింది.

తాండవకృష్ణ నోరు తెరిచాడు.

న్యాయాధిపతి తలూపి పర్మిషనిచ్చాడు.

ప్రతివాది ఆన్ చేసింది. చక్రింతిరుగుతుండగా సభికులలో ఒకరిద్దరు నవ్వటం మొదలెట్టారు. సగమన్నా కాకముందే కోర్టంతా నవ్వులతో నిండిపోయింది.

స్టాప్. అని బీట్‌కానిస్టేబుల్‌లాగా ముద్ర పట్టాడు తాండవకృష్ణ.

ఆఫ్ చేసింది ప్రతివాది. తాపీగా అన్నది.

నేను ఆపదలో వుండి వ్రాసిన వుత్తరాలు మీకందలేదని తెలిసి, అందవు అని వ్రాయలేదు.

మనిషిని అనుకరిస్తూ మారుగొంతుకపెట్టి, అన్నీ వల్లె వేయగలవాళ్లుంటారు. డబ్బుంటే యేదయినా చెయ్యవచ్చు అని దర్పంగా అన్నాడు తాండవకృష్ణ.

డబ్బు లేదనే గదూ! పనికిరానిదాన్నని. 'మేము చూసిన దాన్ని చేసుకోవాలను కుంటున్నావు? వాళ్ళమ్మ యెక్కడ కాలు పెడితే అక్కడ సర్వనాశనం. వాల్లవాన్నకి టికానాలేక అత్తవారి పంచచేరాడు. తిండికి తిమ్మరాజు, పనికిపోతురాజూ? అని తనజూచారు. కాని పట్టదలలో తనవాళ్ళను మించిన వాడే కథానాయకుడు. వ్యవహారం చేయిదాటిపోయిందని తెలిసి శాస్త్రాన్నీ సంఘాన్నీ ధిక్కరించాననీ, లా తనచేతులలోకి తీసుకునే హక్కు యెవరికీలేదు. చూడండి అలా అన్న మాట, యేవిధమైన హక్కులు లేవని లాయర్ నోటీసిచ్చారునాకు. యువరానర్! అదిగూడ డబ్బిచ్చి కొన్నావంటారా వీరు? యెందుకైనా మంచిదని

నోటీస్ దాచి వుంచాను యువరానర్! ఇదిగూడా మోసమేనని ఋజువు చేయగలరా వారు? యువరానర్! వాళ్ళ కర్థంగాదేమో గానీ, నాకానాడే అర్థమైంది యువరానర్! వాళ్ళ మీద దెబ్బతీయాలన్నదే కథానాయకుడి ఐడియా. అదంతా నా మీద ప్రేమ అని కనబడేట్టు నటించి చూపగలిగాడు. గొప్ప నటకుడు వాళ్లకు లొంగకూడదనేదే పట్టుదల యువరానర్! ఆ గుడ్డముక్క గూడా ఆ తానులోదే నని సామెత వున్నది. నోటీస్ కనబడేట్టు పైకి యెత్తి పట్టుకున్నది ప్రతివాది.

'ఎగ్జిబిట్ నెంబర్ టు' అన్నది.

అందరూ మెడలు రిక్కించి చూశారు.

మరొక వాది మొహం యెర్రబడింది.

అది కుచ్చితులు చేసేవని. చింపేస్తే సరిపోలేదు. యేదో వుద్రేకంలో వేసి వుంటారాపని. మనిషి మనకు కాకుండా పోతున్నాడనే ఆరాటంతో, మనసు వికలమై చేసివుండచ్చు. యెవరూ యేమీ అనందే, 'యిలా అన్నారు, అలా అన్నారూ అని ప్రచారం చేసి, అన్నీ నువ్వే కల్పించి పగబట్టావు. అన్యాయం అని అరిచాడు.

'యేమంటావు?' అన్నాడు తాండవకృష్ణ.

ఆఁ ఆఁ ఒప్పుకుండామ పోనీ. కాని యువరానర్! ఆనాడు చాలా మందికి వుద్రేకం కలిగింది. చాలా మందికి ఆరాటం కలిగింది. యెందుకని? కథానాయకుడు సింగిల్‌గా వున్నప్పుడు, అతని వల్ల చాలా మంది లబ్ది పొందారు. నాకు లొంగిపోతాడని లాభాలుండవనీ భయపడి, వుద్రేకంలోనో, ఉన్మాదావస్తలోనో,

వ్రాసిన వుత్తరాలివిగో. కొన్ని యింటికి, కొన్ని కాలేజీకి, కొన్ని నేను పనిచేసే ఫరమ్‌కి వచ్చాయి. యువరానర్. స్టూడియోలో జెరాక్స్ తీయించా. ఒరిజినల్స్ డేట్స్‌తో సహావున్నాయి. కొన్ని కవర్లకి స్టాంపులు గూడాలేవు. పోస్ట్‌మాన్ డబ్బు తీసుకొని కవర్లు యిచ్చాడు. యువరానర్! సాక్ష్యమివ్వడానికి బతికే వున్నాడు. రిటైరైనాడు. పెద్ద కుటుంబం. పేరు గురుభగత్‌సింగ్. ఆంధ్రా ఝే. యువరానర్! ఇవిగో ఎగ్జిబిట్ త్రీ.' అని వుత్తరాల కట్ట క్రిందనించి తీసి పైకి పట్టుకున్నది.

అనాలోచితంగా, యాంత్రికంగా అడ్వోకేటు ఆ కట్ట అందుకున్నాడు. బెంచి మీదున్న వాదులు నలుగురు వచ్చి ఆయన్ని చుట్టేశారు. పదినిముషాలు గడిచింది.

ఆ కట్ట న్యాయాధిపతి ముందుంచబడింది.

యువరానర్ నన్ను క్షమించండి. యేనాటివో మాటలూ తిట్లూ గాలిలో కలిసిపోయి వుండవచ్చు. కాని వుత్తరాలు అక్షరజ్ఞానమున్న ప్రతి వ్యక్తికి అర్థమవుతాయి, అవి వాడుక భాషలో తెలుగులో వ్రాయబడినవి. ఇల్లిటరేట్ కాదేవారూ? అన్నది శాంతంగా.

"క్షయ కవచంబు క్రోధమది శత్రువు" అన్నాడు మహాకవి. శతృత్వం పెంచుకుంటావా? పగ్రెట్ అండ్ పర్లిట్ అదీ మంచి పద్ధతి. రాగూడదనే వుద్దేశంతోనే అవన్నీ దాచావు. అది నేరం. అది దోషం అన్నాడు అడ్వోకేటు.

"మొదట రా గూడదన్నదెవరూ? యెన్నేళ్లు అన్నారా మాట. లా ప్రకారం అన్ని హక్కులూ కోల్పోయేదాకా అన్నారు కైకమ్మ పద్నాలుగేళ్ళు అని యెందు కన్నదంటే. రామునికి రాజ్యార్హత పోవాలనే. యిపరానర్! నా వాళ్ళు అవునన్నదల్లా వాళ్లు కాదు అన్నారు. ఉదాహరణకి నీ కోడలు డబ్బు యిబ్బందిలో వుండిగూడా, జబ్బు బడిగూడా యెవరినీ నిందించదు. నువ్వెళ్ళి తెచ్చుకుంటే బాగుంటుంది. అంటే కోడలెట్లా అయిందీ యెప్పుడయింది? పురోహితుడెవరూ? యేయే చుట్టాలు చూశారు? యెంత కట్నం? యెన్ని లాంచనాలు యిచ్చిందీ? యే సంవత్సరం? మధ్యవర్తులెవరూ నిశ్చయించిన వారెవరూ. యువరానర్! పర్గెట్ అండ్ పర్గెట్. అన్నారు లాయరు గారు. ఒ రోజు వస్తానంటే అవమానం. యివాళ రానంటే అవమానం. యెందు వల్లా. లాభసాటిగా లేదు గనక. అప్పుడు రాకూడదు. యివాళ రాను అంటే నష్టం. అంటే ఇండస్ట్రియలిస్టుల్లాగా యెప్పుడూ లాభం కనబడాలి. గౌరవం వారికే దక్కాలి. వాళ్ళదే పై చేయి కావాలి. దాన్ని ఫ్యూడలిజం అంటారు యువరానర్. రా, బో అనేది ఫ్యూడల్ ప్రభువులే. అకలితో బాధపడే వారినీ, ఆపదలో వున్నవారినీ లొంగదీసి, తప్పు యెత్తిచూపి, బ్లాక్ మెయిల్ చేసి, అణిచి పెట్టేది. ఫ్యూడల్ ప్రభువులే యువరానర్! వాదులలో నిర్దోషులెవరన్నా వున్నారా యువరానర్! మీలో తప్పుచేయనివారే సిన్నర్స్ మీద రాయి విసరాలి. నేనూ విసురుతానప్పుడు. అని వంగి రాయి అందుకుని లేచి చూస్తే అంతా వెళ్ళిపోయారట. జీసస్ దయతో నవ్వుతూ "సిక్ నో మోర్" అని హింసను భరించిన స్త్రీని ఓదార్చి పంపేశాడట జీసస్ ప్రభువు."

'మీరు అదివున్న చోటికి వెళ్తూనే వున్నారే దాన్ని దూషించడ

మొందుకూ' అని వాళ్ళ బంధువులే నిగ్గదీస్తె యువం నర్ మేము దానిచేతి వంట తినం. మా నాయక్ వంట మనిషిని పిలిపించి, మడి గట్టించి మా కోసం స్పెషల్ వంట చేయిస్తాడు. అది మా కేమి చేయక్కర్లా. అసలు దాన్ని మరొవేపు వుండమని, కనబ డకుండా మరోవేపు వుంచుతాడు మా నాయక్. మా ఆచారాలకి అడ్డురాదు. మా అబ్బాయి. పెద్ద భవంతి అని గర్వంగా జవాబి స్తారట. సాక్షులు వాదుల మధ్యే వున్నారు. అని అటువేపు జూ సింది. వాళ్లు మొహాలు చాటు చేసుకున్నాడు.

నిన్నూ నీబిడ్డలను చూసి పోదామనే వచ్చాము. నీవున్న చోటికి. నువ్వంతా తారుమారుచేసి కథలల్లి నమ్మించాలని, చూ స్తున్నావు. లేచి చేయి వూపుతూ అరిచాడో పెద్దమనిషి. కోపం వల్ల వూగిపోయాడు.

యేమని చెప్పుకుంటావు? అడ్వొకేటు రెట్టించాడు,

అటువంటి వుద్దేశంతో వస్తే నాకూ, నా బిడ్డలకు యేమైనా యివ్వద్దా? చిన్న బిడ్డలను చూడటానికి వెళ్ళేప్పుడు వట్టి చేతు లతో వెళ్ళకూడదని చెపుతారు. అంశలైవా తేవచ్చునే. శుష్క ప్రియులూ, శూన్యహస్తాలతో వస్తె, అన్నీ అమర్చి మర్యాదలు చెల్లించేవాడు నాయకుడు. కానీ, పదివేలూ, యిరవై వేలూ అప్పు యీయలేదనీ.

యెక్కడో దాచుకుని లేవంటావు. కోర్టులో డబ్బు కట్టక పోతే మాగాణి భూమి దాయాదుల పరమవుతుంది. మాకు ఏండి లేకుండా పోవాలనా నీ వుద్దేశ్యం అని ఒకరూ,

మా పిల్లలు పెద్ద చదువులు చదవాలి. విదేశం పంపాలని

అడిగితే లేదంటావు. నీకు అసూయ. నీ పిల్లలు తప్పితే యెవరూ పైకి రాకూడదని అర్థపడుతున్నావు. అని చిందులు తొక్కారు. అంతేకాక యింక నీ యింట అడుగు పెట్టను. ఆ లేచి వచ్చిన మనిషితోనే చావు' అప్పుడందే ఫైలులో విశ్శిపోవడమే గాక, కసిపోక యువరానర్! యింటికెళ్ళి దూషిస్తూ వ్రాసిన వుత్తరాలివిగో. ఇవి ఎగ్జిబిట్ నెంబరు నాలుగు. అని సంచీలోంచి వుత్తరాలు బైటికి తీసింది ప్రతివాది.

గట్టిదే ప్రతివాది డేటా పోగుచేసి తెచ్చుకున్నది. నేరక యీ కేసు సాల్వ్ చేద్దామనుకున్నానే. అని మనసులో బాధపడ్డా దర్పం వదల్లేదా అడ్వొకేటుకి. నోరు విప్పబోయాడు. కాని ప్రతివాది యింకా అంటూనే వున్నది.

'హానిమూన్ అనే జర్మన్ ఫిజిషన్ హోమియోకనిబెట్టి సులభ పద్ధతిలో రోగాలు కుదురుస్తూ, పేదలకూ వైద్యం అందుబాటులోకి తెచ్చాడు. పంచదార,నీళ్లూ కలిపి గుళ్ళు చేసి అమ్మి డబ్బు చేసుకుంటున్నాడు. ప్రజలను మోసగిస్తూ దోచేస్తున్నాడని మెడికల్ కౌన్సిల్ నేరం మోపి, దేశ బహిష్కారం చేశారు. ఫ్రెంచ్ వారాయున్ని గౌరవించి, ఆదరించారు. ప్రబలిపోయిన కలరా వ్యాధిని అరికడుతూ, అది అంటుకున్న రోగుల్ని బతికిస్తు యశస్సు సంపాదించాడా ఘనవైద్యుడు అప్పుడా కీర్తి మంతుని స్వదేశానికి తిరిగి రమ్మని ఆహ్వానించారు స్వదేశీయులు. ఖండాంతర కీర్తి పొందినవాడు తమవాడేనని చెప్పుకోవాలని ఐడియా. కానీ రానన్నాడా మహనీయుడు.అలాగా యువరానర్ నేను వారన్నటువంటి దాన్నికానని నేనే నిరూపించుకోవాల్సి వచ్చింది. 'వడ్డించే వాడు మనవాడైతే' అని ఒకసామెత వున్నది

కథానాయకుడు తమ వేపే మొగ్గు చూపుతున్నాడని, రాగతనం అహం బైటపెట్టుకున్నారు." అని వూపిరి తీసుకున్నాడు ప్రతివాది

"మీరు చూపించేవన్నీ ఫోర్జరీలు. అటువంటి పనులు చేసే ఎక్స్‌పర్ట్స్ వున్నారు." అని అడ్వకేటు కొట్టేశాడు.

"యువరానర్ కంఠస్వరంలో భేదాలూ, మోసాలూ కని పెట్టగలిగిన నిపుణులూ, చేతివ్రాత ఫోర్జరీయూ, నిజమైనదా కని పెట్టగలిగిన నిపుణులూ వున్నారు. వెరిఫై చేసుకోవచ్చు, కాగితము, సిరా రంగు చూసే నిర్ణంచవచ్చు."

అనాగరికంగా, అసభ్యంగా మాట్లాడుతున్నావు. ఇర్‌లాస్ తప్పులెత్తి నలుగురికీ తెలిసేట్టు చేయాలని ప్రయత్నిస్తున్నావు. అది ధర్మం గెలవదు."

పెద్దగా గర్జిస్తే భయపడుతుందని తాండవకృష్ణ గట్టిగా అరిచాడు.

అధర్మం గెలవదు దానంతటదే ఓడిపోతుంది. నేల విడిచి సాము చేసినా ఓడిపోతారు. నాకూ న్యాయం కావాలి. ఇవాళే వాదులకి ధర్మం గుర్తు వచ్చిందా! పీఠాధిపతులకు వోనాడు చాలా అధికారముండేది. శ్రీ ముఖం పంపేవారు. వెలివేయించే వారు. వాదులు పీఠాధిపతులలాగే చేశారు. ఇవాలెందుకు ప్లేటు ఫిరాయించారంటే, కథానాయకుని వల్ల పెద్ద లాభాలేమీ లేవు. అంతేగాక యింతకాలానికి తన హీరోయిన్ని వదలడని అర్థమయింది. అవసరానికి పిలిపించుకుంటే కథానాయకుడు 'సిరికిన్ చెప్పడు' లాగా కాపాడడానికి పరుగెత్తికెళ్లేవాడు. నన్నూ అలా పరుగులు పెట్టించాలనే, నేడు రిలెటివ్స్ అనీ, యిన్‌లాస్ అనీ,

పెద్దలనీ, పిన్నలనీ, ధర్మమనీ, దయ అనే పదాలు వాడుతు న్నారు. ఇప్పుడూ వారికే లాభసాటిగా వుండాలి. అది పొసగ లేదని తెలిసి, కథానాయకుడు తన హీరోయిన్ని లొంగదీయలేక పోతున్నాడనీ అర్థమై, లొంగి రావల్సిందేనని కోర్టుకిడ్చారు. నేను వారు చెప్పినట్టుగా ఆడాల, గెంతాలి. అదే వారి ఆంతర్యం అంతగా నేను కావాలనుకొంటే, నా దగ్గరకే వచ్చి వుండవచ్చు. ఇక్కడ స్థానబలిమి వుండదు. నీళ్ళలోన మొసలి నిగిడి యేనుగు బట్టు, బయట మూరెడైన బాకలేదు, అన్నారు కవి. నన్నే లా క్కెలితే అక్కడ వారి స్థానబలిమితో నన్ను లొంగదీయచ్చు. అదీ వుద్దేశం. వ్యక్తిత్వం పొయాక జీవచ్ఛవంలాగా అవుతాను అదీ నా భయం. కనుక న్యాయాధిపతి దయతలచి, నాకు న్యా యం కలుగజేయాలని ప్రార్థన. అని ముగిస్తూ ప్రతివాది వాదు లవేపు చూచి, మిమ్ముగట్టను తాళ్ళ మీరే దెచ్చితిరి. అని చేయి చూపించి అందంగా నవ్వింది.

తాండకృష్ణ నోరు వెళ్ళబెట్టాడు.

న్యాయాధిపతికీ నవ్వు వచ్చింది. ఆపుకున్నాడు.

'శేషం కోపేన పూరయేత్' అని వాదులు అడ్వొకేట్ మీదా ప్రతివాదిమీదా చెప్పులు విసరటం మొదలు పెట్టారు.

బెంచీల మీదున్న వాదులు లేచి వచ్చి, అడ్వకేట్ కాలరు పట్టుకుని గుంజుతూ,

మనమే గెలుస్తామని యెందుకు చెప్పావు? లా మనవేపే మొగ్గు చూపుతున్నదంటివే. నీకు లా తెలుసునా అసలు? అది అన్ని పుట్టకిస్తుంటే, నోరు పెగలదేం నీకు? మా డబ్బు వాకి

ఛ్ఛీయ్, దద్దమ్మా. ఆడదాని చేతులో వోడిపోయినావే. అదేనా నీ మగతనం? చవటా? అని బాదటం మొదలెట్టారు.

చెప్పులు మీదపడకుండా తప్పించుకుంటూ బోను దిగుతున్నది ప్రతివాది.

బంట్రోతులు వాదులను విడదీసి అడ్వొకేట్‌ని కాపాడాలని ప్రయత్నిస్తున్నారు. అంత తేలిగ్గాలేదు.

న్యాయాధిపతి సుత్తిలో కొడుతూ

ఆర్టర్! ఆర్డర్ అంటూ వాకిలివేపు చూశాడు.

మీరా! మిస్టర్ కే.డి. నాయక్. కథానాయకుడు అంటే హీరో అని హాస్యమాడుతున్నది ప్రతివాది. అనుకున్న సమయానికొచ్చారు. ఈ కథకి మీరే కథానాయకుడన్నమాట. అన్నాడు నవ్వుతూ.

వాదులంతా న్యాయవాదిని వదిలి నాయకన్ వేపు పెళ్ళి చుట్టేశారు.

చూడరా నాయక్ మిమ్మల్నందర్ని రచ్చకీడ్చి అల్లరి పెట్టాలని చూసింది. డిఫెన్సుకని అడ్వొకేట్‌ని పిలిస్తే వాడు డబుల్ క్రాస్. దాని దగ్గరా గుంజాడు. అది దులిపేస్తుంటే నోరు పెగల్లేదు. గుడ్లు పెట్టుకు చూస్తు నిలబడ్డాడు. అని గొల్లుమన్నారు.

అదే మనింటికి రావాలి, యేనాడూ మేమేమి అన్లేదు. నిన్ను మానుండి విడదీయాలని తాను వేరుగా వుండిపోయింది. తాడు కట్టక్కర్లేదన్నందుకే. ఇపుడు నువ్వు కట్టు. మేమంతా

వున్నాంగా. మాకేం పెట్టక్కర్లేదు. అన్నారు వాదులంతా పెళ్ళి పెద్దలై ఒ పచ్చ తాడు పసుపుకొమ్ము న్నది అందించారు నాయక్‌కి.

నయమే. మీరు చెప్పిన పని చేస్తే! దానికి మనింట్లో భాగం పెట్టాలి. తెలివి గలది గదూ. చూశారుగా విశ్వామిత్ర సృష్టిచేసి మొత్తం యిల్లంతా కోర్టుద్వారాలాక్కుంటుంది. ఇంత కంటే పెద్ద అల్లరి ఆగమూ అవుతుంది. అయిందేదో అయిపో యింది. పోదాం రండి, నేను బాగా ఆలోచించే తాడు పూసు యెత్తనీయలేదు. అని తాడందుకుని దూరంగా విసిరేశాడు నాయక్. "నేనేం చేసినా మీ మంచికే చేశాను. లా దాని పక్షం కాకుండా జాగ్రత్తపడ్డా. అలా అంటూ న్యాయాధిపతికి దణ్ణం పారేశాడు.

యువరానర్! నా వాళ్ళు వొట్టి అమాయకులు. దాయాదు లెవరో ప్రోద్బలం చేసి వుండాలి. నేను వూళ్ళో లేకుండా పురి యెక్కించారు. మా వాళ్ళకు గెలవమూ అని గూడా తెలియదు. చిన్న పిల్లల మనస్సు. అంతటవారని పోనీయండి. అని చెయ్యి తిప్పేశాడు.

న్యాయాధిపతి కథానాయకుని మొహం వంకే చూస్తూ అన్నాడు.

మిస్టర్ నాయక్! చాలా థాంక్స్. తీర్పు మీరే యిచ్చారు యెలా తీర్పు యిస్తే అందరికీ క్షేమం, అని ఆలోచిస్తున్నా. వెళ్దాం. కోర్టు మూసే వేళైంది.' అని లేచాడు.

● సమాప్తం ●